


నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY





బుధవారం 14-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 174 రూ॥ 6.00





# జలసంక్షోభం దిశగా తెలంగాణ

## హైదరాబాద్ సహా అన్ని నగరాల్లో తాగునీటి ఎద్దడి మొదలు




- వేగంగా పడిపోతున్న భూగర్భజలనీటిమట్టం
- మే కష్టాలు, డిసెంబర్‌లోనే మొదలు
- గోదావరి నీటిని ఎత్తిపోయలేదంటూ బీఆర్ఎస్ విమర్శ
- నిపుణుల సలహా మేరకే నీటిని వదిలేశామంటున్న ప్రభుత్వం
- వచ్చే వర్షాకాలం నాటికి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఆపరేషన్‌లోకి తేవాలని నిర్ణయం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు తెచ్చిన ఎల్‌నినో
- నీటి ఎద్దడి తీవ్రమైతే ప్రభుత్వ వ్యతిరేకత పెరిగే ప్రమాదం

### • జీహెచ్ఎంసీ ఎన్నికలపై నీటి ఎద్దడి ప్రభావం?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ సమాజం ఇప్పుడు మరో తీవ్రమైన జల సంక్షోభం వైపు అడుగులు వేస్తోంది. కేవలం రాజధాని హైదరాబాద్ నగరమే కాకుండా, రాష్ట్రంలోని ద్వితీయ, తఅతీయ శ్రేణి పట్టణాలు (టూ-టైర్, త్రీ-టైర్ టౌన్స్), మరియు వందలాది గ్రామాలు ఇప్పటికే తాగునీటి ఎద్దడి ప్రారంభ దశకు చేరుకున్నాయి. రుతుపవనాల వైఫల్యం, ఎల్ నినో దుష్ప్రభావాలు ఒకవైపు ఉంటే, గోదావరి నదికి వచ్చిన వరద నీటిని సకాలంలో ఎత్తిపోయి జలాశయాలను నింపడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ ప్రధాన ప్రతిపక్షం భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. వాతావరణ శాఖ మరియు వ్యవసాయ శాఖ నివేదికల ప్రకారం, దేశవ్యాప్తంగా మరియు ముఖ్యంగా తెలంగాణలో ఎల్ నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ సీజన్ ముగిసే సమయానికి రాష్ట్రంలో సగటున 17 శాతం వర్షపాత లోటు నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 18 జిల్లాల్లో లోటు వర్షపాతం రికార్డవ్వగా, హైదరాబాద్‌లో దాదాపు 27 శాతం వర్షపాత లోటు ఉంది. వర్షాలు లేకపోవడంతో తెలంగాణ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ (టీజీడబ్ల్యుడి) తాజా లెక్కల ప్రకారం, హైదరాబాద్ మరియు చుట్టుపక్కల కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో భూగర్భ జలాల మట్టం గతేడాదితో పోలిస్తే ఏకంగా 6.85 మీటర్ల మేర పడిపోయింది. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడా నీటి మట్టాలు 6 నుండి 11 మీటర్ల లోతుకు పడిపోవడంతో బోరుబావులు ఎండిపోతున్నాయి.



### శీతాకాలంలోనే 'సమ్మర్' కష్టాలు?

సాధారణంగా మే, జూన్ నెలల్లో వచ్చే నీటి కష్టాలు ఈ ఏడాది డిసెంబర్, జనవరి నాటికే ముంచుకొచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌కు కీలక తాగునీటి వనరుగా ఉన్న సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం 13% (3.9 టీఎంసీ) నీరు మాత్రమే మిగిలి ఉంది. మరో 60 రోజుల్లో (డిసెంబర్ మధ్య నాటికి) ఇది పూర్తిగా అడుగంటిపోయే ముప్పు పొంచి ఉంది. నాగార్జున సాగర్ నుండి సింగూరు, మంజీర వరకు అన్ని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరువవుతున్నాయి. ఈ సంక్షోభానికి కేవలం ప్రకఅతిని కారణం చెప్పి ప్రభుత్వం తప్పించుకోలేదని బీఆర్?ఎస్? పార్టీ గట్టిగా వాదిస్తోంది. జూలై, ఆగస్టు మాసాల్లో గోదావరి నదికి భారీగా వరదలు వచ్చినప్పటికీ, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పంప్ హౌస్‌లను నడపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని బీఆర్?ఎస్? నాయకులు టి. హరీష్ రావు మరియు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. మేడిగడ్డ వద్దకు లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పటికీ, పిల్లర్లు కుంగాయనే సాకుతో గేట్లు మొత్తం ఎత్తివేసి వందలాది టీఎంసీల గోదావరి నీటిని దిగువకు (ఆంధ్రప్రదేశ్‌లోని ధవళేశ్వరం బ్యారేజీ వైపు) వఅధాగా వదిలేశారని బీఆర్ఎస్ ఆరోపించింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐఎస్) పంప్ హౌస్‌లను (కన్నెపల్లి, నంది పంపులు) ఆన్ చేసి ఉంటే, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ వంటి జలాశయాలను నింపి హైదరాబాద్ మరియు చుట్టుపక్కల జిల్లాల తాగునీటి అవసరాలు తీర్చే వీలుండేదని, కానీ ప్రభుత్వం రాజకీయ కక్షతో ప్రాజెక్టును పక్కనబెట్టిందని బీఆర్ఎస్ విమర్శించింది.



### పట్టణాలు, గ్రామాల్లో ఘోర పరిస్థితి

గత ప్రభుత్వ హయాంలో 'మిషన్ భగీరథ', 'మిషన్ కాకతీయ' ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించి, చెరువులను నింపడం వల్ల వేసవిలోనూ నీటి కొరత రాలేదని బీఆర్ఎస్ గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల మిషన్ భగీరథ గ్రిడ్లు ఫెయిల్ అవుతున్నాయని, ప్రజలు మళ్లీ ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన దుస్థితి వచ్చిందని మండిపడుతోంది. పట్టణాల్లో ట్యాంకర్ల డిమాండ్ విపరీతంగా పెరిగిపోగా, గ్రామాల్లో మైళ్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు మళ్లీ మొదలయ్యాయి. ప్రకఅతి వైఫల్యానికి తోడు పాలకుల దూరదఅష్టి లేకపోవడం వల్లే తెలంగాణలో ఈ జల సంక్షోభం ముంచుకొస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ విమర్శలు పక్కనబెట్టి, అందుబాటులో ఉన్న గోదావరి, కఅష్ణా జలాలను గరిష్ట సామర్థ్యంతో ఎత్తిపోసి జలాశయాలు నింపకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా "జీరో వాటర్ డే" వంటి పరిస్థితులు తలెత్తడం ఖాయమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు

గోదావరి నదికి వచ్చిన వరదలను వినియోగించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని పార్టీ ప్రధానంగా ఈ క్రింది అంశాలను ఆధారాలతో సహా ఎండగడుతోంది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ బ్యారేజీ) పిల్లర్లు కుంగాయనే సాకుతో, అధికారులు బ్యారేజీలోని మొత్తం 85 గేట్లను బార్లా తెరిచి ఉంచారు. దీనివల్ల ఎగువ నుండి వచ్చిన వరద నీటిని ఒక్క చుక్క కూడా నిల్వ చేయకుండా, వచ్చిన నీటిని వచ్చినట్టుగా దిగువకు వదిలేశారు. జూలై, ఆగస్టు వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్దకు ప్రతిరోజూ లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. దాదాపు 300 నుండి 400 టీఎంసీల గోదావరి వరద నీరు కళ్లముందే వఅధాగా ప్రవహించి, సముద్రంలో కలిసిపో యింది. వరద నీరు ఉధఅతంగా ప్రవహిస్తున్నప్పుడు మేడిగడ్డ, అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీల వద్ద ఉన్న భారీ పంప్ హౌస్‌లను (ఉదాహరణకు కన్నెపల్లి పంప్ హౌస్) రన్ చేయలేదు. నదిలో నీరు ఉన్నప్పుడే ఎత్తిపోతలు జరపాలి, కానీ ప్రభుత్వం పంపులను ఆన్ చేయకుండా మొండిగా వ్యవహరించింది. ఒకవేళ ఆ వరద నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి ఉంటే.. కాళేశ్వరం లింక్-2 లోని కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ), శ్రీరాంసాగర్ (ఎస్ఆర్ఎస్పీ) వంటి భారీ జలాశయాలను వంద శాతం నింపే అవకాశం ఉండేది. అవి నిండి ఉంటే ఈరోజు హైదరాబాద్‌కు, తెలంగాణ జిల్లాలకు నీటి ఎద్దడి వచ్చేదే కాదు.
తెలంగాణ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయకుండా వదిలేయడం వల్ల, ఆంధ్రప్రదేశ్‌లోని కాటన్ బ్యారేజీ (ధవళేశ్వరం) వద్ద రోజుకు 10 నుండి 15 లక్షల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి వెళ్లినట్లు నమోదైన అధికారిక లెక్కలను బీఆర్ఎస్ ప్రస్తావిస్తోంది."తెలంగాణ గొంతు ఎండుతుంటే.. గోదావరి జలాలు సముద్రం పాలవుతున్నాయి. ఇది ప్రకఅతి సఅష్టించిన క్షామం కాదు, ప్రభు త్వం తెచ్చిన కఅత్రిమ జల సంక్షోభం అని బీఆర్ఎస్ గట్టిగా ఆరోపిస్తోంది."

### ప్రభుత్వ ఖండన

రాష్ట్రంలో తలెత్తుతున్న నీటి కొరతపై ప్రతిపక్షం బీఆర్?ఎస్? చేస్తున్న విమర్శలను ప్రభుత్వం పూర్తిగా తోసిపుచ్చింది. ప్రస్తుత తాగునీటి ఎద్దడికి ప్రకఅతి సఅష్టించిన ఎల్ నినో దుష్ప్రభావాలతో పాటు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, తప్పుడు ఇంజనీరింగ్ విధానాలే ప్రధాన కారణమని సాక్షాత్తూ రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గడానికి అంతర్జాతీయ వాతావరణ మార్పులైన ఎల్ నినో ఎఫెక్ట్ కారణమని ప్రభుత్వం చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 18 జిల్లాల్లోని 320 మండలాలను తీవ్ర కరవు పీడిత మండలాలుగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. అక్టోబర్ ముగిసేనాటికి పూర్తి నివేదికను తయారుచేసి, కేంద్ర ఆర్థిక సహాయం కోరడానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.గత ప్రభు త్వం రూ. 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు నిర్మించిన కొద్ది రోజులకే లీకేజీలు ఇచ్చి, పిల్లర్లు కుంగిపోయి అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) మరి యు సెంట్రల్ వాటర్ కమిషన్ (జఔజ) నిపుణుల కమిటీల శాస్త్రీయ అనుమతులు, పునరుద్ధరణపనులు పూర్తి కాకుండా పంపింగ్ చేయడం కుదరదని స్పష్టం చేసింది. నవంబర్ 2026 మధ్యలో ఈ మూడు బ్యారేజీల (మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల) మరమ్మతు పనులు ప్రారంభించి, 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. భద్రతా కారణాల దఅ ష్ట్యానే నీటిని నిల్వ చేయకుండా దిగువకు వదలాల్సి వచ్చిందని ప్రభుత్వం సమర్థించుకుంది. ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన కఅష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల సమావేశాలలో తెలంగాణ ప్ర భుత్వం తన వాదనను బలంగా వినిపించింది. కరవు పరిస్థితుల దఅష్ట్యా వచ్చే ఏడాది జూన్ వరకు సాగునీటి కంటే తాగునీటి అవసరాలకే రిజర్వాయర్లలోని నీటిని అత్యంత ప్రాధాన్యతగా కే టాయిస్తామని స్పష్టం చేసింది. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఇప్పటికే రైతులకు ముందస్తు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపింది. జంట జలాశయాలలో నీరు తగ్గినప్పటికీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ బోర్డు ద్వారా ఏరియాల వారీగా అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాబోయే 50 ఏళ్ల పాటు హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) కు తాగునీటి ఢోకా లేకుండా సరికొత్త డ్రింకింగ్ వాటర్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు."ప్రస్తుత నీటి కొరత కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది కాదు.. గత ప్రభుత్వ అవినీతి వల్ల కాళేశ్వరం ప్రాజెక్టులు దెబ్బతినడం, దానికి తోడు ఎల్ నినో రావడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ప్రజలకు తాగునీటి కొరత రాకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాం" అని ప్రభుత్వం గట్టిగా వాదిస్తోంది.మొదట్లో విచారణల పేరుతో కాలయాపన చేసినప్పటికీ, రాష్ట్రంలో పెరుగుతున్న నీటి ఎద్దడి దఅష్ట్యా ము ఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరియు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఏడాది ఏ ప్రిల్, జూలై సమీక్షల్లో కీలక నిర్ణయం తీసుకున్నారు. నిపుణుల గైడ్‌లైన్స్ ప్రకారం మూడు బ్యారేజీల (మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల) పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.ఇరిగేషన్ శాఖ తాజా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం... ఈ భారీ శాశ్వత మరమ్మతు పనులను 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేసి, ప్రాజెక్టును మళ్లీ పూర్తి స్థాయిలో అందుబాటు లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.రాజకీయ కోణంలో చూస్తే ఒకరు కావాలనే ఆలస్యం చేస్తున్నారని, మరొకరు అవినీతి వల్ల ప్రాజెక్టును పాడుచేశారని విమర్శించుకోవచ్చు. కానీ సాంకేతిక కోణంలో... డ్యామ్ సేఫ్టీ చట్టం-2021 ప్రకారం జాతీయ నిపుణుల అనుమతులు, శాస్త్రీయ నివేదికలు లేకుండా అంత పెద్ద నిర్మాణాలపై తదుపరి పనులు చేయడం చట్టరీత్యా, సాంకేతికంగా సాధ్యం కాకపోవడం వల్లే ఈ ఆలస్యం జరిగిందనేది సుస్పష్టం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముందుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి®

22ND ANNIVERSARY 2004-2026

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 14-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 174 రూ॥ 6.00


## అధ్యక్షులు, అధికారుల ఫెవికాల్ బంధం!? ఎపిసోడ్-1




# అధికారుల అండ..మిల్లర్ల దందా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- మిల్లర్ల దొంగాట.. అధికారుల తొండాట!!
- మిల్లర్ల తో అధికారుల మిత్రుత్వం.. ప్రభుత్వానికి పంగనామం!
- మిల్లర్ల నుంచి మితి మీరి అధికారులు తిన్నారు?







- నయానో, భయానో మిలర్లు సమర్పించుకున్నారు?
- మిలర్లకు అధికారులే అక్రమాలు అలవాటు చేశారు?
- మిలర్ల నుంచి దండిగా అధికారులు లంచాలు వసూలు చేసుకున్నారు?
- మొత్తం మీద అధికారుల జుట్టు మిలర్ల చేతికిచ్చారు?
- ఇప్పుడు మిలర్లు ఆడమన్నట్లు అధికారులు ఆడుతున్నారు?
- ఒక రకంగా మిల్లర్లంటేనే అధికారులు జంకుతున్నారు!
- అప్పుడు లంచాలు ఎగబడి తిన్నారు?
- అడిగినంత అధికారులకు ఇచ్చి మిలర్లు దోపిడీ వ్యాపారం ఇష్టానుసారం చేశారు?

**కొంత మంది అధికారులు అత్యాశకు పోయి మిల్లర్లతో పార్టనర్లుగా చేరారు?**

- దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు సివిల్ సప్లైని నిండా ముంచేశారు?

**మిల్లుల మీద దాడులు తూతూ మంత్రంగా చేస్తూ మమ అనిపిస్తున్నారు?**

**పెద్ద మిల్లర్ల కొమ్ము కాస్తున్నారు..చిన్న మిల్లర్ల ను బలిచేస్తున్నారు?**

- ఆదాయానికి మించి అధికారులు ఆస్తులు కూడబెట్టుకున్నారు?
- వందల కోట్లు అధికారులు సంపాదించుకున్నారు?
- మిల్లర్ల ఆడింది ఆట పాడింది పాటకు అధికారులు సయ్యాటలాడారు?
- పోయేది ప్రభుత్వ సొమ్మే కదా అని అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు చేశారు?
- లంచాలకు మరిగి సివిల్ సప్లై శాఖనే మంగళవారం వారం చేశారు!
- ప్రభుత్వానికే మిలర్లు, అధికారులు కలిసి క్షవరం చేశారు?
- ఇప్పుడు బోడి గుండు మీద ఈకలు లెక్కపెడుతున్నట్లు నటిస్తున్నారు?
- ప్రభుత్వ ఆదేశాలు దిక్కరించి మరీ మిలర్లను కాపాడుతున్నారు?
- తమ బాగోతాలు బైటకు రాకుండా మిలర్ల చేతిలో అధికారులు కీలు బొమ్మలయ్యారు?
- మిల్లర్లు తప్పించుకునే దారులను అధికారులే చూపిస్తున్నారు?
- అంతా బాగుందని రిపోర్టులు రాసి చేతులు దులుపుకుంటున్నారు?
- ఏళ్ల తరబడి ట్రాన్స ఫర్లు లేక అధికారులు ఒకే చోట పాతుకుపోయారు!
- మిలర్ల తో వ్యాపార స్నేహ లంచాల బంధం గట్టి పర్చుకున్నారు?

హైదరాబాద్, నేటిధాత్రి:

కంచె చేను మేస్తే చెప్పుకునే దిక్కు ఎవరికి? అని పోలీసు శాఖకు గురించి చెప్పుకుంటుంటారు. కాని ఇప్పుడు సివిల్ సప్లైశాఖ గురించి చెప్పుకునే రోజులు వచ్చాయి. అటు అధికారులు , ఇటు మిల్లర్లు కలిసి మొత్తం సివిల్ సప్లై శాఖను మంగళ వారం చేశారు. శాఖను భ్రష్టు పట్టించారు. వున్న కాడికి ఊడ్చుకు తిన్నారు. ఖాజానాకు రూపాయి రాకుండా చేశారు? ప్రభుత్వం రైతుల కోసం పెట్టిన పెట్టుబడి తిరిగి రావాల్సి వుండగా, రూపాయి రాకుండా చేసి, మొత్తం మింగేస్తూ వచ్చారు. ఏనుగు అంత సంపాదన రావాల్సిన చోట చీమ కాలంత కూడా మిగులు లేకుండా చేస్తున్నారు. అధికారుల అండదండలు పుష్కలంగా మిల్లర్లు సంపాదించుకున్నారు. మిల్లర్ల దందాతో అధికారులు నిండా నింపుకున్నారు. ఇక ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడి నుంచి వెళ్తుంది. ప్రభుత్వం వేలకోట్లు ఖర్చు చేసి, రైతు పండించిన పంటలను కొంటూ వుంటే, మిల్లింగ్‌ద్వారా తిరిగి ఖజానాకు చేరుకోవాల్సిన సొమ్మంతా మిల్లర్లు అధికారులు పంచుకు తింటే మిగిలేదేముంటుంది? మిల్లర్లు తిన్నది కక్కించాల్సిన అధికారులు, కుంభకర్ణుల్లా తిని కూర్చుకున్నారు. మిల్లర్లకు దొంగ మార్గాలు చూపించి లంచాలు తిన్నారు. ఇక ఇప్పుడు మారమంటే మిల్లర్లుమారుతారా? అవినీతి చేయకుండా అదికారులు వుంటారా? ప్రభుత్వం ఎంత ఒత్తిడి చేస్తున్నా అధికారులు పని చేయకపోతే బకాయిలు వసూలు సాద్యమౌతుందా? అధికారులు మిల్లర్లకు సహకరిస్తున్నారు. మిల్లర్లు ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. నిండా ముంచుతూ మోసం చేస్తున్నారు. అదికారులకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. నేటి దాత్రి ఎప్పటినుంచో చెబుతోంది. మిల్లర్లు దొంగలు కావడానికి అదికారులే కారణమని వార్తలు రాస్తూనే వస్తోంది. సివిల్ సప్లై శాఖలో కింది స్దాయి నుంచి పై స్దాయి దాకా అధికారులు కోట్లు కూడబెట్టుకుంటున్నారు. ఆదాయానికి మించి ఆస్దులు సంపాదించుకుంటున్నారు? కోట్లకు పడగలెత్తుతున్నారు? అని నేటిధాత్రి అనేక సార్లు వార్తలు రాసింది. అయినా అప్పుడు ప్రభుత్వం కదల్లేదు. సీరియస్‌గా దృష్టిపెట్టలేదు. అధికారులను ప్రభుత్వమే నమ్మింది. మిల్లర్లు అదికారులనే నమ్ముకున్నారు. దాంతో అధికారులు ప్రభుత్వానికి హండ్ ఇచ్చారు. మిల్లర్లకు అండగా నిలబడుతూ వచ్చారు. అందులోనూ చిన్న చిన్న మిల్లర్లను చిదిమేశారు. తొక్కేశారు. మిల్లులు నడుపుకోలేకుండా చేశారు. వాళ్లకు వడ్లు కేటాయించడంలో అధికారుల పక్షపాతం చూపుతూ వచ్చారు. చిన్న మిల్లర్లు ఎంత నిజాయితీగా వున్నా వారిని ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చారు. అదే సమయంలో పెద్ద మిల్లర్లు, యూనియన్ నాయకులు, మిల్లర్ల సంఘాల జిల్లా అధ్యక్షులు కార్యదర్శులను అధికారులే అందలం ఎక్కిస్తూ వెళ్లారు. నిబంధలను తుంగలో తొక్కి వాళ్లకు వడ్లు కేటాయిస్తూ వచ్చారు. కోట్ల రూపాయలు బకాయిలు వున్నా ఆ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శుల మిల్లులను కాపాడుకుంటూ వచ్చారు. జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు ఒకటికి నాలుగు మిల్లులు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించారు. పెద్దఎత్తున బకాయిలు వున్నా, మళ్లీ మళ్లీ ఆ మిల్లులకే వడ్లు కేటాయించి ప్రోత్సహిస్తూ వచ్చారు. ఫలితంగా అధికారులు మిల్లర్ల పలహారం పరిహారంగా తిన్నారు. మిల్లర్లు ఒక్కరే దొంగలా.. అధికారులు సుద్ద పూసలా? అని కూడా నేటిధాత్రి ప్రశ్నలు కురిపిస్తూ నిజాలు వెలుగులోకి తెచ్చింది. అయినా అప్పుడు ప్రభుత్వం తేరుకోలేదు. అధికారులు కదిలింది లేదు. పై స్దాయి అధికారులు దృష్టిపెట్టింది లేదు. దాంతో మమ్మల్ని కదిలించే వారు లేరన్న ధీమా పెరిగిపోయి, అదికారులు ఇష్టాను సారం వ్యహరిస్తూ వచ్చారు. లంచాలకు అలవాటు పడి మిల్లర్లకు సహకారం అందిస్తూ వచ్చారు. తాజాగా మహబూబా బాద్‌లో పట్టుబడిన ఓ అధికారి అక్రమాస్దులు వెలుగులోకి వస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. అలాంటి అదికారులు అన్ని జిల్లాల్లో వున్నారు. జిల్లా వ్యాప్తంగా తిన్నారు. ఒక్క జిల్లాలోనే ఒక అదికారి వంద కోట్లు సంపాదించారంటే మిగతా అధికారులు ఎంత సంపాదించి వుండాలి? అధికారులే అంతంత సంపాదించుకుంటే మిల్లర్లు ఎంత వెనకుసుకోవాలి? ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏర్పడిన మరో జిల్లాలో మిల్లర్ల ఆగడాలకు అడ్డూ లేదు. అధికారుల లంచాలకు అదుపు లేదు. జిలా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడికి ఏడు మిల్లులు వుండడమేమిటి? కార్యదర్శికి 4 మిల్లులు వుండడమేమిటి? వాళ్ల మాత్రమే వడ్లన్నీఅధికారులు కేటాయించడమేమిటి? ఇద్దరు నాయకులు కలిసి చేసే వ్యాపారంలో 3 మిల్లులు సీజ్ చేసినా మళ్లీ అవే మిల్లుల పేరు మీద అధికారులు వడ్లు కేటాయించడమేమిటి? ఆ మిల్లర్లు సంపాదించిన అక్రమ సంపాదనలతో ఇతర ప్రాంతాల్లో మిల్లులు పెట్టడం, రియల్ వ్యాపారాలు సాగిస్తున్నారు. జిల్లా అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రభుత్వం అంటే ఆ జిల్లా అదికారులకు కనీసం భయం వుందా? తప్పు చేస్తున్నామనే భయం వారిలో వుందా? నేరం చేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్న భయం అనేదే లేకుండాపోయింది. దాంతో విచ్చలవిడిగా సంపాదనకు అలవాటు పడ్డారు. ఈ రెండు జిల్లాలే కాదు, తెలంగాణలో వున్న అన్ని జిల్లాలోనూ అదే పరిస్దితి వుంది. వాటి వివరాలను కూడా నేటిదాత్రి త్వరలో బైట పెడుతుంది. అయితే ఆది నుంచి చూసుకుంటే మిల్లర్ల దొంగాట నేర్పిందే అధికారులు. అధికారులు లెక్కలను తారు మారు చేసి తొండాట ఆడడం మొదలు పెట్టారు. మిల్లర్లతో మిత్రుత్వం పెంచుకున్నారు. అక్రమ సంపాదన లకోసం అలవాటు పడ్డారు. ఉభయ కుశలోపని అన్నట్లు ప్రభుత్వ సొమ్ము పంచుకుతిన్నారు. మిల్లర్ల నుంచి మితి మీరిన లంచాలు తిని, అదికారులు వారి గుప్పిట్లోకి వెళ్లిపోయారు. బడా మిల్లర్లు కూర్చోమంటే కూరుంటున్నారు. నిలడమంటే నిలబడుతున్నారు. విజిలెన్స్ అధికారులు వచ్చిన తనిఖీలు చేస్తుంటే తూతూ మంత్రంగా రిపోర్టులు రాసి పెడుతున్నారు. అసలు లెక్కలు దాచేస్తున్నారు. కొండంత బకాయిలు వున్న మిల్లర్ల బకాయిలు పిసరంత అని రిపోర్టులు రూపొందిస్తున్నారు. ప్రభుత్వానికి పంగ నామాలు పెడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మిల్లర్లను అక్రమాలకు అలవాటు చేసిందే అదికారులు? అలా మిల్లర్లకు భయం లేకుండా చేశారు. లంచాలు తీసుకుంటూ మిల్లర్లకు అండగా నిలుస్తూ వచ్చారు. మొత్తం మీద ఇప్పుడు మిల్లర్ల చేతికి తమ జుట్టును ఇచ్చి ఆడమన్నట్లు అడుతున్నారు. కళ్లు మూసుకొని తనిఖీలు చేపడుతున్నారు. లెక్కలు కళ్లు మూసుకొని రాసేస్తున్నారు. ఇక్కడ మరో దుర్మార్గం దాగి వుంది. మిల్లర్లకు సహకరించిన కొంత మంది అధికారులు కూడా అనధికారికంగా మిల్లర్ల అవతారం ఎత్తారు. మిల్లర్లతో కలిసి వ్యాపారం చేశారు. మిల్లుల్లో పార్టనర్లుగా చేరి, దోపిడీకి రెండు రకాలుగా అలవాటు పడ్డారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు అటు అధికారులు ఇటు, మిల్లర్లు మిలాకత్ అయ్యి దోపిడీ చేశారు. పోయేది ప్రభుత్వ సొమ్మే కదా? అన్నట్లు మిల్లర్లకు అదికారులు దోచి పెట్టారు. ఆ దోపడీ నుంచి అదికారులు వాటాలు పంచుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చేయాల్సిన మొదటి పని అధికారులను వెంటనే ఎక్కడికక్కడ ట్రాన్స్‌ఫర్లు చేయాలి. జిల్లాలు దాటించాలి. లేకుంటే అదికారులు మారరు. అన్యాయాలు ఆపరు. అవినీతిని అసలే ఆపరు. ఏళ్లకేళ్లు తిష్ట వేసుకొని కూర్చున్న అధికారులను మార్చి, మిల్లుల తనిఖీలు చేపడితే గాని అసలు రహస్యం వెలుగులోకి రాదు. మిల్లర్ల నుంచి బకాలు వసూలు కావు? అధికారుల జుట్టు మిల్లర్ల చేతిలో వున్నంత కాలం రూపాయి వసూలు కష్టమే? మిల్లుర్ల అక్రమ సంపాదన కక్కించడం అసాద్యమే? దొంగ చేతికి తాళం చెవులు ఇస్తే తప్పు జరదగని అనుకుంటారు. కాని దొంగ తన బుద్దిని ఎప్పుడూ మానుకోడు. అధికారులు లంచాలు మానుకోరు. మిల్లర్లకు సహకరించకుండా వుండలేరు. అధికారులకు లంచాలు కావాలి. మిల్లర్లకు అక్రమ సంపాదన కావాలి. ఈ రెండింటి మధ్య వున్న బందాన్ని తెంచాలంటే ముందుకు అధికారులను పక్క జిల్లాకు కాకుండా రెండు మూడు జిల్లాల అవతలికి మార్చితే తప్ప బాకాయిలు వసూలు కావు. అసలు లెక్కలు వెలుగు చూడవు???

**అధ్యక్షులు,అధికారుల ఫెవికాల్ బంధం!? ఎపిసోడ్-2**

**ఆ జిల్లాలో కోట్లు మింగిన అధ్యకులు ...వారిని తప్పించడానికి లంచాల మత్తులో అధికారులు**

**ఆ జిల్లా ఏది..?**

**ఎవరా అధ్యక్షులు, అధికారి..?**

**రేపటి మీ నేటిధాత్రి లో ఎక్స్‌క్లూజివ్‌గా**




నిఖార్సయిన వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

బుధవారం 14-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 174 రూ॥ 6.00







# Telangana Heading towards a Water Crisis




- Drinking water shortages have begun in all cities, including Hyderabad
- Groundwater levels are plummeting rapidly
- Struggles typically seen in May have started as early as December
- BRS criticizes the government for failing to pump Godavari water
- Government maintains water was released based on expert advice
- Decision made to bring the Kaleshwaram project back into operation by the next monsoon
- El Niño poses challenges for the Congress government
- Risk of rising anti-government sentiment if water scarcity intensifies
- Will the water crisis impact the GHMC elections?




**Neti Dhathri, Hyderabad :** Telangana is currently inching towards another severe water crisis. Beyond the capital city of Hyderabad, the state's tier-2 and tier-3 towns, as well as hundreds of villages, have already begun to face the initial stages of drinking water scarcity. While the failure of the monsoon and the adverse effects of El Niño are contributing factors, the main opposition party, Bharat Rashtra Samithi (BRS), is fiercely criticizing the incumbent Congress government for its failure to timely pump Godavari floodwaters and fills reservoirs. According to reports from the Meteorological and Agriculture departments, the Southwest monsoon has been severely impacted across the country—and particularly in Telangana—due to the effects of El Niño. By the end of this season, the state recorded an average rainfall deficit of 17 percent. Out of the state's 33 districts, 18 recorded a rainfall deficit, with Hyderabad showing a shortfall of nearly 27 percent. Due to the lack of rainfall, latest data from the Telangana Groundwater Department (TGWD) indicates that groundwater levels in Hyderabad and the surrounding Core Urban Region (CUR) have plummeted by as much as 6.85 meters compared to last year. In some rural areas, too, water levels have dropped by 6 to 11 meters, causing bore wells to run dry.

### 'summer' woes in winter itself?

Experts warn that the water scarcity usually experienced in May and June could strike as early as December and January this year. The Singur project, a crucial drinking water source for Hyderabad, currently holds only 13% (3.9 TMC) of its water capacity. There is a looming threat that this supply could be completely exhausted within the next 60 days (by mid-December). Water levels in all major reservoirs—from Nagarjuna Sagar to Singur and Manjira—are approaching 'dead storage' levels. The BRS party strongly argues that the government cannot evade responsibility for this crisis by simply blaming nature. BRS leaders T. Harish Rao and KTR have sharply criticized the Congress government for its negligence in failing to operate the pump houses at Medigadda, Annaram, and Sundilla, despite the heavy floods in the Godavari River during July and August. The BRS alleged that even though hundreds of thousands of cusecs of floodwater reached Medigadda, the government—citing the sinking of pillars as a pretext—lifted all the gates and allowed hundreds of TMCs of Godavari water to flow downstream (towards the Dowleswaram Barrage in Andhra Pradesh) and go to waste. The BRS has criticized the government for sidelining the Kaleshwaram Lift Irrigation Scheme (KLIS) due to political vendetta; they argue that had the pump houses (such as Kannepally and Nandi) been operated, reservoirs like Kondapochamma Sagar and Mallanna Sagar could have been filled to meet the drinking water needs of Hyderabad and surrounding districts.

### Dire Situation in Towns and Villages

The BRS points out that during the previous government's tenure, initiatives like 'Mission Bhagiratha' and 'Mission Kakatiya' ensured doorstep drinking water supply and filled tanks, preventing water shortages even during summer. However, they allege that mismanagement by the current government is causing 'Mission Bhagiratha' grids to fail, forcing people to rely once again on private water tankers. While the demand for tankers has skyrocketed in towns, villages are witnessing a return to conditions where residents must travel miles to fetch water. This looming water crisis in Telangana is driven by a lack of foresight among those in power, compounded by adverse natural conditions. Analysts warn that unless the government sets aside political bickering and fills reservoirs by lifting available Godavari and Krishna waters to maximum capacity, the state is certain to face "Zero Water Day" scenarios in the near future.

### Millions of Cusecs of Water Lost to the Sea

The party is exposing—with supporting evidence—the Congress government's abject failure to utilize the floodwaters of the Godavari River, alleging that it crippled the projects solely out of political vendetta. Citing the sinking of pillars at the Medigadda (Lakshmi) Barrage—part of the Kaleshwaram Project—as a pretext, officials kept all 85 gates of the barrage wide open. Consequently, instead of storing even a single drop of the incoming floodwater, they allowed the entire inflow to flow downstream. During the monsoon months of July and August, hundreds of thousands of cusecs of floodwater arrived at the projects daily; yet, approximately 300 to 400 TMC of Godavari floodwater flowed away wastefully and merged into the sea right before everyone's eyes. Even as the floodwaters surged, the massive pump houses at the Medigadda (Lakshmi), Annaram (Saraswati), and Sundilla (Parvati) barrages—such as the Kannepalli pump house—were not operated. Lift operations should have been conducted while water was available in the river, but the government stubbornly refused to switch on the pumps. Had that floodwater been lifted and pumped, there would have been an opportunity to fill massive reservoirs—such as Kondapochamma Sagar, Mallanna Sagar, Ranganayaka Sagar, Lower Manair Dam (LMD), and Sriramsagar (SRSP) under Kaleshwaram Link-2—to 100% capacity. Had they been full, Hyderabad and the districts of Telangana would not be facing a water shortage today.

The BRS is highlighting official figures showing that, because the Telangana government allowed the water to flow away instead of lifting it, between 10 and 15 lakh cusecs of floodwater drained into the sea daily at the Cotton Barrage (Dowleswaram) in Andhra Pradesh. The BRS strongly alleges, "While Telangana goes parched, Godavari waters are being lost to the sea; this is not a drought created by nature, but an artificial water crisis brought about by the government."

### Government Rebuttal

The government has categorically dismissed the criticism leveled by the opposition BRS regarding the emerging water scarcity in the state. State Irrigation Minister N. Uttam Kumar Reddy officially clarified that the current drinking water crisis is primarily caused by the adverse effects of the naturally occurring El Niño phenomenon, compounded by the corruption and flawed engineering practices of the previous BRS government. The government attributes the significant drop in rainfall across the state to international climate changes associated with the El Niño effect. Based on preliminary assessments, the government has officially identified 320 mandals across 18 districts as severely drought-affected. It was announced that Chief Minister A. Revanth Reddy would personally visit Delhi to seek central financial assistance after a comprehensive report is prepared by the end of October. Minister Uttam Kumar Reddy alleged that despite the previous government spending [1] 1.81 lakh crore, the Medigadda and Annaram barrages developed leaks and sinking pillars—reaching a highly dangerous state—shortly after their construction. It was further clarified that pumping operations cannot resume until the expert committees from the National Dam Safety Authority (NDSA) and the Central Water Commission (CWC) grant scientific clearance and the necessary restoration works are completed. The government has set a target to commence repair works on these three barrages (Medigadda, Annaram, and Sundilla) in mid-2026 and complete them by the 2027 monsoon season. It justified the decision to release water downstream—rather than storing it—citing safety concerns. The Telangana government strongly presented its case during meetings with the Krishna and Godavari River Management Boards involving Andhra Pradesh. It clarified that, given the prevailing drought conditions, priority would be given to meeting drinking water needs over irrigation requirements for the water stored in reservoirs until June of next year. The government also stated that advance guidelines regarding the cultivation of alternative crops had already been issued to farmers. Despite declining water levels in the twin reservoirs, the government indicated that area-specific contingency plans are being prepared through the Hyderabad Metropolitan Water Board. Chief Minister Revanth Reddy has directed officials to formulate a comprehensive drinking water master plan to ensure an uninterrupted water supply for the Hyderabad Core Urban Region (CUR) for the next 50 years. The government maintains that the current water shortage is not of its making; rather, the situation arose due to damage to the Kaleshwaram project components caused by the previous administration's corruption, compounded by the impact of El Niño. Nevertheless, the government asserts that it is taking measures on a war footing to prevent any drinking water scarcity for the public. Although there was initial delay due to inquiries, Chief Minister A. Revanth Reddy and Irrigation Minister Uttam Kumar Reddy took a crucial decision during review meetings in April and July of this year, in light of the state's escalating water crisis. They ordered that restoration works on the three barrages (Medigadda, Annaram, and Sundilla) be undertaken on a war footing. According to the Irrigation Department's latest action plan, the goal is to complete these massive, permanent repairs by the 2027 monsoon season and restore the project to full operational capacity. From a political perspective, accusations continue to fly—with one side alleging deliberate delays and the other claiming the project was ruined by corruption. However, from a technical standpoint, it is evident that the delay occurred because proceeding with further work on such massive structures—without the necessary approvals from national experts and the requisite scientific reports—was neither legally nor technically feasible under the Dam Safety Act, 2021.





# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# కాఫీతో గుండెకు రక్ష

మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

**1. శరీరానికి చలవ:**

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

**2. శక్తినిచ్చే పవర్‌హౌస్:**

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

**3. రోగనిరోధక శక్తి పెంపు:**

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

**5. చర్మ సౌందర్య:**

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

**6. మునగాకుతో విటమిన్ సి:**

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

**7. మిరియాలతో మునగాకు:**

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

**మునగ ఆకును ఎలా తీసుకోవాలి?**

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది



గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

# వెల్లుల్లితో ఎన్ని లాభాలో.. విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠు సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.

**ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి**

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది!

జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది.



కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

**ఔషధంలా తినాలి!**

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

**అమృతమే కానీ...**

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదించ లేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

# పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

**మానసిక శ్రమ ఎక్కువ..**

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

**సరిపడా నిద్ర పొందితేనే..**

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**నిద్రలేమి సంకేతాలు ఇవే..**

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



